# ఏరువాక పదం - 3

ఏరువాకమ్మకూ ఏమి కావాలి ?

ఎర్ర ఎర్రని పూలమాల కావాలి

ఎరుపు, తెలుపుల । మబ్బుటెండ కావాలి

ఏరువాకమ్మకూ ఏమి కావాలి ?

పొలము గట్టున । నిలిచి వేడుకోవాలి;

టెంకాయ వడపప్పు తెచ్చిపెట్టాలి

ఏరువాకమ్మకూ ఏమి కావాలి ?

ముత్తైదలందరూ । పాట పాడాలి

పున్ని స్త్రీ లందరూ పూజచేయాలి

ఏరువాకమ్మకూ ఏమి కావాలి ?

పాటపాడుతు తల్లి । పాదాలు మ్రొక్కాలి

ఏరువాకమ్మను ఏమి కోరాలి

ఎడతెగని సిరులివ్వ । వేడుకోవాలి

పాడిపంటలు కోరి । పరవసించాలి



మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com